క్లుప్తంగా

అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



మాట్లాడుతున్న ప్రతాప రామకృష్ణ

కోనరావుపేట(వేములవాడ): పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని నాగారంలో నిర్వహించిన బూత్ అధ్యక్షుల సమావేశానికి హాజరై మాట్లాడారు. ఎంపీ అభ్యర్థి సంజయ్‌ను 3 లక్షల మెజార్టీతో గెలిపించేందుకు బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అనంతరం వికాస్‌రావు మాట్లాడుతూ, సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ నినాదంతో మోదీని మూడోసారి ప్రధానమంత్రిని చేయాలన్నారు. సమావేశంలో అసెంబ్లీ కోఆర్డినేటర్ వెంకటరమణ, మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్, అసెంబ్లీ కన్వీనర్ సత్తయ్య, జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు, నాయకులు కోల కిష్టస్వామి, శ్రీరాంనాయక్, గొట్టె రామచంద్రం, రవీందర్, మిర్యాల్‌కార్ బాలాజీ, లక్ష్మీనారాయణ, శక్తికేంద్ర ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

బకాయిలన్నీ చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

సిరిసిల్లటౌన్: ప్రభుత్వం బతుకమ్మ చీరల బకాయిలు రూ.50 కోట్లు విడుదల చేయడం సరికాదని, పూర్తిస్థాయిలో బకాయిలు వెంటనే విడుదల చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. కార్మికులకు రావాల్సిన యారన్ సబ్సిడీ విడుదల చేయాలని, త్రిఫ్ట్ పథకంలో భాగంగా కార్మికులు జమ చేసిన నగదును ప్రీ మెచ్యూరిటీ పద్ధతిలో కార్మికులకు అందించాలన్నారు. వస్త్ర పరిశ్రమలో ఏర్పడిన సంక్షోభానికి నివారణ చర్యలు చేపట్టాలని, తక్షణమే కార్మికులకు ఉపాధి మార్గాలు చూపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, టీపీటీడీసీ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, అన్నారం శ్రీనివాస్, గెంట్యాల శ్రీనివాస్, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ వీరబత్తిని కమలాకర్, ఫ్యాక్స్ చైర్మన్ జెల్ల కిషన్, బీఆర్‌ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్, సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్, దార్ల సందీప్, ఎండీ సత్తార్, అడ్డగట్ల మురళి, పొరండ్ల రమేశ్, సామల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో సుదర్శన హోమం

గంభీరావుపేట: మండలకేంద్రంలో శ్రీ సీతారామస్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగోరోజు శనివారం భక్తి శ్రద్ధలతో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య సుదర్శన హోమం నిర్వహించారు. అనంతరం సీతారామస్వామి వారిని సూర్యప్రభ వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. భక్తులు రామనామ స్మరణతో రథం లాగారు.

బీజేపీ నాయకుల ప్రచారం



ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

వేములవాడరూరల్: ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అనే నినాదంతో బీజేపీ మండల నాయకులు శనివారం రూరల్ అధ్యక్షుడు జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మండలంలోని వట్టెంల గ్రామంలో ఉపాధి పని వద్దకు వెళ్లి మహిళలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఎగుర్ల అనిల్, మండల కార్యదర్శి ముఖ్యం సంజీవ్, అరుణ్, చంద్రశేఖర్, వెంకటేశ్, మణిసాయి, వంశీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయానికి మహాద్వారం అందజేత



తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండలం తాళ్లపల్లి–పత్తికుంటపల్లి గ్రామాల మధ్య ఉన్న రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయానికి రూ.55 వేలు విలువ చేసే టేకు ద్వారాన్ని శనివారం బీటీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బెంద్రం తిరుపతి రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పురాతన ఆలయాల పునర్నిర్మాణం, నూతన ఆలయాల ఏర్పాటుకు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కామిరె లక్ష్మణ్, సుదగోని రాములు, అంజయ్య, సిలివేరి బాలాజీ, నారాయణ, రాములు, నర్సింహ రెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాస్, రమేశ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి తాపం.. ఆరోగ్య 'ఫలం'

- వేసవిలో పండ్లతో పోషక విలువలు
- మండే ఎండలనుంచి ఉపశమనం
- సంపూర్ణ ఆరోగ్యానికి మేలు



సిరిసిల్ల: ఎండలు మండిపోతున్నాయి. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మధ్యాహ్నమైతే చాలు బయటకు వెళ్లాలంటే జనం జంకుతున్నారు. వేసవిలో లభించే పలు పండ్లు వేసవితాపం నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఆరోగ్యానికి ఉపకరించే పండ్లెన్నో కళ్లముందు కనిపిస్తాయి. ఏ పండు తింటే ఏ మేరకు పోషక విలువలు లభిస్తాయో జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ పత్తిపాక అరుణ తెలిపారు. మార్కెట్‌లో లభించే సంత్రాలు, ఆపిల్స్, చెరుకు గడలు, మజ్జిగతోనూ శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయని, ఏ సీజన్‌లో లభించే పండ్లను ఆ సీజన్‌లో తింటే మంచిదంటున్నారు. పిల్లలు, పెదలంతా వేసవిలో పండ్లను తీసుకుంటే వడదెబ్బ తగలకుండా ఉంటుంది. తాజా పండ్లు తింటేనే ఆరోగ్యానికి మేలని పేర్కొన్నారు.

సండే స్పెషల్



పుచ్చకాయ..

వేసవిలో నిప్పులు కక్కె సూర్యప్రతాపం నుంచి రక్షణకు పుచ్చకాయ ఎంతో దోహదపడుతుంది. చెమట రూపంలో బయటకు వెళ్లే లవణాలను పుచ్చకాయ ద్వారా మళ్లీ పొందవచ్చు. రక్తహీనత తగ్గిస్తుంది.



ఆరోగ్యానికి రక్ష.. ద్రాక్ష.

ద్రాక్షపండ్లను తిన్నా, రసంగా తాగినా ఆరోగ్యానికి చాలా మంచిది. ద్రాక్షల ద్వారా మనిషిలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాతరోగ నివారణ, రక్త ప్రసరణలో వేగం, కొవ్వును కరిగించే సుగుణాలు ద్రాక్షలో ఉంటాయి.



తర్బూజ

పూటపండు (తర్బూజ) అందరికీ ఇష్టమైన పండు. కమ్మని రుచితో పాటు ఖనిజ సంపదలకు నిలయం. ఎండల నుంచి ఉపశమనం కలిగించడంలో ఉపయోగపడుతుంది. పండుగా రసంగా స్వీకరిస్తారు.



తాటిముంజ

వేసవిలో తాటిముంజలకు ఓ విశిష్టత ఉంది. తాటిచెట్ల కాయల్ని కోస్తే లభించే తాటిముంజలు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా లభిస్తాయి. పట్టణాల్లో వాటిని విక్రయిస్తుంటారు. లేత ముంజలు తింటే మ జాగా ఉంటుంది. ముంజల్లో కొవ్వు పదార్థం అ సలే ఉండదు. జీర్ణశక్తి పెరిగుతుంది. నోటికి రుచిగా ఉంటుంది.



రుచికరమైన మామిడి..

వేసవిలోనే దొరికే మామిడిపండు నోరూరిస్తుంటాయి. అన్నివర్గాల వారికి అందుబాటులో ఉండే మామిడితో ప్రయోజనాలు ఎక్కువే. భోజనంతో పాటు మామిడిపండు తింటే మాజాగా ఉంటుంది.



ఆరోగ్యదాయిని కొబ్బరిబోండాం

కొబ్బరిబోండాల వినియోగానికి డిమాండ్ పెరిగింది. ప్రతిఒక్కరూ కొబ్బరినీళ్లు తాగుతున్నారు. వేసవిలో దాహం తీర్చడంలో కొబ్బరిబోండం ఎంతగానో ఉపయోగపడుతుంది. కూల్‌డ్రింక్‌ల కంటే బోండం తాగడం ఎంతో లాభదాయకం.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

వేములవాడ: వేములవాడ కౌన్సిలర్ ముప్పిడి సునంద, వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి మాజీ సర్పంచ్ అడ్డిక జైపాల్‌రెడ్డితో పాటు 50 మంది గ్రామస్తులు శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి పొన్నం ప్రభాకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బోధనకు విరమణ ఉండదు



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

సిరిసిల్లఎడ్యుకేషన్: బోధనకు విరమణ ఉండదని, ఎంచుకున్న ఉద్యోగానికి మాత్రమేనని ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి అన్నారు. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన మల్లారం మాధవి–పురుషోత్తం, జూపల్లి పద్మ–ప్రకాష్‌రావు, ఇట్టిరెడ్డి శ్రీదేవి– వీరారెడ్డిని శనివారం శాలువాలతో సన్మానించారు. ఎంఈవో దూస రఘుపతి, ప్రధానోపాధ్యాయులు లోకిని శారద, భూక్య రాజు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గన్నమనేని శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, సిరిసిల్ల మండల ప్రధాన కార్యదర్శి గడ్డం శంకర్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు నీలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'మంత్రి వ్యాఖ్యలు సరికాదు'

సిరిసిల్లటౌన్: హిందువుల ఆరాధ్య దైవం రాముని అక్షింతలను రేషన్ బియ్యమని ఎద్దేవా చేయడం సరికాదని, అలాంటి పార్టీకి, నాయకులకు ఎన్నికల్లో హిందువులు ఓటుతో బుద్ధి చెబుతారని బీజేపీ నాయకులు అన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. కాంగ్రెస్ నిర్వహించిన సమావేశంలో మంత్రి పొన్నం వారిచ్చిన హామీలు, పాలనపరమైన విధానాలను వివరించకుండా బండి సంజయ్‌పై విమర్శలు చేయడమే పనిగా మాట్లాడడం సరికాదన్నారు. మాజీ సీఎం కేసీఆర్ హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడి ఓటమి చవిచూశారని, ఇప్పుడు అది కాంగ్రెస్ వంతుగా మారుతుందన్నారు. నిరాధారంగా విమర్శలు చేస్తే బీజేపీ నాయకత్వం ఊరుకోదని పేర్కొన్నారు. సమావేశంలో రెడ్డబోయిన గోపి, గజబింకార్ చందు, నాగుల శ్రీనివాస్, ఏనగంటి నరేశ్, కొండ నరేశ్, గజబింకార్ సంతోష్, గాజుల సదానందం, సింగం చింటూ, సందవేణి రాజుయాదవ్, దూడం శివప్రసాద్, సిరిసిల్ల వంశీ, కాంబోజు శ్రీధర్, ఆసాని లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ప్లాస్టిక్ వినియోగిస్తే జరిమానా



ముస్తాబాద్: ప్లాస్టిక్ వినియోగిస్తూ ఆరుబయట చెత్త పారవేస్తే జరిమానా విధిస్తామని ముస్తాబాద్ మేజర్ పంచాయతీ కార్యదర్శి రాజు అన్నారు. సాక్షిలో 'ప్లాస్టిక్ భూతం..పట్టని అధికార గణం' అనే శీర్షికన శని వారం ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా కార్యదర్శి రాజు మాట్లాడుతూ ఇప్పటికే ప్రధాన వీధులతో పాటు, కాలనీల్లో చెత్త పారవేయకుండా అవగాహన కల్పించామన్నారు. హోటళ్లు, దుకాణాలలో పాలిథీన్ కవర్లు, ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు వినియోగించకుండా నోటీసులు జారీ చేస్తామన్నారు. వ్యర్థాలను, చెత్తను పంచాయతీ ట్రాక్టర్లకు ఇవ్వాలని కోరారు. అన్ని వీధుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను తొలగించనున్నట్లు పేర్కొన్నారు.

సాక్షి స్పందన

అక్రమ లే అవుట్ రద్దు హర్షణీయం

సిరిసిల్లటౌన్: పేదలు ఉండేందుకు గుడిసెలు వేస్తేనే వాటిని తొలగించి కేసులు నమోదు చేసే అధికారులు, దేవుని భూమిని బడా నాయకులు దర్జాగా లే అవుట్‌గా మార్చినా పట్టించుకోలేదని, ఇటీవల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేసిన ఆందోళన సత్ఫలితాలను ఇచ్చిందని నాయకులు అన్నారు. శనివారం సీపీఐ కార్యాలయంలో మాట్లాడారు. సిరిసిల్ల పట్టణంలోని విశ్వనాథ ఆలయానికి సంబంధించి రూ.కోటి విలువైన 3 గుంటల భూమి ఆక్రమణకు గురైందని, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌ను కలిసి సదరు భూములపై విచారణ జరపాలని, లేఅవుట్ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆక్రమణకు పాల్పడిన బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గూడూరు ప్రవీణ్ తదితరులపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అక్రమ లే అవుటును రద్దు చేస్తున్నట్టు అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ప్రకటించారని తెలిపారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, నాయకులు పంతం రవి, సోమ నాగరాజు, బీఎస్పీ రాష్ట్ర నాయకులు అక్కని భాను, బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకుడు చిట్యాల మధు, సీపీఎంఎల్ నాయకులు సోమిశెట్టి దశరథం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అఖిల పక్షం నాయకులు

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీనే గెలిపించాలి

కోనరావుపేట: పార్లమెంట్ ఎన్నికల్లో తమ మద్దతు బీజేపీకే ఉంటుందని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ అన్నారు. మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం కలకోట రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కన్వీనర్ ఎలగందుల భిక్షపతి మాదిగ హాజరై మాట్లాడారు. మూడు ఎస్సీ రిజర్వేషన్ పార్లమెంట్ నియోజకవర్గాలుండగా వాటిలో ఒక్క సీటు కూడా మాదిగలకు కేటాయించని రేవంత్ రెడ్డిని మాదిగల ద్రోహిగా ప్రకటిస్తూ కాంగ్రెస్‌ను పల్లెలోకి రానివ్వమన్నారు. ఈనెల 27న వేములవాడకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరవుతున్నారని, అన్నిగ్రామాల నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ పసుల బేస్ కుమార్, ఎంఎస్పీ నాయకులు మంగలి చంద్రమౌళి, మండల ప్రధాన కార్యదర్శి బొల్లె బాబు, కలకోట రాజు, తదితరులు పాల్గొన్నారు.



కోనరావుపేట: మాట్లాడుతున్న నాయకులు

27న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సమావేశం

వీర్నపల్లి: మండల కేంద్రంలో శనివారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కన్వీనర్ వడ్లూరి రాజం అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మాదిగ పాల్గొని మాట్లాడారు. ఈ నెల 27న ఉదయం 11 గంటలకు వేములవాడ పట్టణంలో నిర్వహించే ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల సమావేశానికి మహాజన నేత మందకృష్ణ మాదిగ హాజరవుతారని పేర్కొన్నారు. జిల్లాలో అన్ని గ్రామాలు, మండలాల నుంచి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నేరెళ్ల శ్రీనివాస్ మాదిగ, జిల్లా కోకన్వీనర్ పసల బేస్‌కుమార్, నాయకులు, మంగలి చంద్రమౌళి మాదిగ, గద్దరాశి భగవంతం మాదిగ, పాత్తూరి రాజం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో చక్కెర అందించాలి



సిరిసిల్లటౌన్: ఏడాది కాలంగా రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు చక్కెర పంపిణీ జరగడం లేదని సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పేదలకు రూ.14.50 కిలో చక్కెర అందించేదన్నారు. బయట మార్కెట్లో కిలోకు రూ.42 ఉందని, దీంతో సామాన్యులు పండుగపూట కొనుక్కోలేక పోతున్నారని పేర్కొన్నారు. రేషన్ షాపుల ద్వారా గతంలో మాదిరిగా చక్కెర, కిరోసిన్ పంపిణీ చేయాలని, ఇందుకు జిల్లా కలెక్టర్, పౌరసరఫరాల అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట కుసుమ గణేశ్, చిప్ప దేవదాసు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్ షో విజయవంతం చేయాలి

బోయినపల్లి: మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ ఆదివారం సాయంత్రం నిర్వహించే రోడ్‌షోను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య కోరారు. మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్నిగ్రామాల నుంచి పెద్దఎత్తున హాజరుకావాలని పేర్కొన్నారు.

వైభవంగా రథోత్సవం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌లో వేములవాడ రాజరాజేశ్వరస్వామి దత్తత ఆలయమైన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి మొక్కులు చెల్లించుకున్నారు. ఉయం రథపుణ్యావచనం, రథహోమం, రథబలి, రథంపై స్వామివారి దర్శనం, ఊరేగింపు నిర్వహించారు. ఏకాంతసేవతో బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు అర్చకులు శ్రీ వేణుగోపాలచారి ప్రకటించారు. భక్తులకు పొన్నాల రాములు అన్నదానం చేశారు. ప్రతానికి, పూల అలంకరణకు పంతం రామచంద్రం రూ.16 వేలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో టీఎస్టీవోస్ జిల్లా అధ్యక్షుడు ఎలుసాని ప్రవీణ్‌కుమార్, మాజీ సర్పంచులు నిమ్మ లక్ష్మి, దొమ్మాటి నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ మహేందర్, ఎంపీటీసీ అపెరా సుల్తాన, అర్చకులు నవీన్‌చారి, ఆలయ కమిటీ చైర్మన్ సూర నర్సయ్య, నాయకులు ఎలుసాని మోహన్‌కుమార్, నిమ్మ మల్లారెడ్డి, అంజాగౌడ్, లద్దునూరి హన్మండ్లు, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రథోత్సవంలో పాల్గొన్న నాయకులు

సహకార సంఘం పెట్రోల్ బంకు ప్రారంభం

ముస్తాబాద్: పోతుగల్ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు రిటైల్ ధరలకే పెట్రోల్, డీజిల్ అమ్మకాలు చేపడుతున్నామని భారత్ పెట్రోలియం మార్కెటింగ్ ఆఫీసర్ చరణ్‌జిత్ అన్నారు. ముస్తాబాద్ మండలం మోహినికుంట, బందనకల్ గ్రామాల మధ్య పోతుగల్ సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా మార్కెటింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ, ఏడాది క్రితం వరకు వినియోగదారుడి ధరలకే పెట్రోలు, డీజిల్‌ను సహకార బంకులకు అందించామన్నారు. దీంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13 పెట్రోల్ బంకులు మూతపడ్డాయని వివరించారు. ఇటీవల జరిగిన చర్చల్లో రైతులకు కన్సూమర్ ధరలకే పెట్రోల్ అందించాలన్న విజ్ఞప్తి మేరకు, బంకులను ఆధునీకరించి సేవలను ప్రారంభించామన్నారు. నిత్యం బంకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. సింగిల్‌విండో సీఈవో కృష్ణ, రైతులు పాల్గొన్నారు.



పెట్రోల్ బంక్ సేవల్లో సిబ్బంది

సంక్షిప్త వార్తలు

గరుడవాహనంపై ఊరేగింపు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని బండలింగంపల్లిలోని శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి ఉత్సవ విగ్రహాలను గరుడవాహనంపై పురవీధుల్లో ఊరేగించారు. వేడుకల్లో నాయకులు స్వామి, నారాయణరెడ్డి, నర్సింలు, అంజిరెడ్డి, మాలధారులు, తదితరులు పాల్గొన్నారు.

మస్కట్‌లో అంబేడ్కర్ జయంతి

సిరిసిల్లటౌన్ : అంబేడ్కర్ జయంతి వేడుకలను శుక్రవారం మస్కట్‌లో ఘనంగా నిర్వహించారు. అక్కడి రువి సీబీడీ ఏరియా స్టార్ కొచ్చిన్ రెస్టారెంట్‌లో బీఆర్. అంబేడ్కర్ సేవాసమితి అంతర్జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు గాలిగాని రాజు ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. కార్యక్రమానికి అంబేడ్కర్ ముని మనవడు, బుద్దిస్ సొసైటీ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ శ్రీరాజ్ రత్న హాజరయ్యారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

వేములవాడ: పట్టణంలోని భగవంతరావునగర్‌లో ఉంటున్న ఒంటేరు నవీన్ (25) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు వేములవాడ టౌన్ ఎస్సై అంజయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్‌కు చెందిన నవీన్ ఏడునెలల క్రితం వేములవాడకు వచ్చి అద్దెకు ఉంటున్నట్లు తెలిపారు. మద్యానికి బానిసై భార్య మాధురితో గొడవపడ్డాడు. ఈ క్రమంలో తాము అద్దెకున్న ఇంటిపై ఉన్న రేకుల షెడ్డులో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పెద్దలింగాపూర్‌లో సర్వే

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్‌లో శనివారం బాబు జగ్జీవన్‌రామ్ వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో సామాజిక ఆర్థిక సర్వే నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని గ్రామంలో వ్యవసాయ విద్యార్థులు ఏర్పాటు చేశారు. రెండోరోజు గ్రామంలో రైతుల సమస్యలు తెలుసుకొని పరిష్కారాలను సూచించారు. అనంతరం ఓటుహక్కు ప్రాముఖ్యతను తె లిపేలా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించా రు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు అరుణ్ బా బు, భవ్యశ్రీ, వ్యవసాయ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

రాజన్న కోడెలకు పశుగ్రాసం


వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్‌లోని రాజన్న గోశాలలోని కోడెలకు పశుగ్రాసం అందించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన మల్లయ్య లారీ వరిగడ్డిని రాజన్న కోడెలకు అందించినట్లు ఆయన తెలిపారు.

శోభాయాత్ర

కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లి గ్రామంలో శనివారం శ్రీ రామాంజనేయ భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. రామ మాలధారణ చేసిన భక్తులు రామాంజనేయ విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి మొక్కులు చెల్లించుకున్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి: ఎల్లారెడ్డిపేట ఉమ్మడి మండలం రంగంపేటకు చెందిన కాంగ్రెస్ నాయకుడు తేజానాయక్ శనివారం గుండెపోటుతో మృతిచెందాడు. తేజానాయక్ స్థానికంగా ఇంటిని నిర్మించుకొని చికెన్ సెంటర్, సిమెంట్ బ్రిక్స్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. రోజులాగానే ఉదయం వాకింగ్‌కు వెళ్లి ఇంటికొచ్చాడు. ఒక్కసారిగా ఇంట్లోనే కుప్పకూలిపోగా కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించలోపే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని స్వగ్రామం రంగంపేటకు తరలించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీర్నపల్లి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు భూత శ్రీనివాస్ గౌడ్ తదితరులు మృతదేహం వద్ద నివాళి అర్పించారు. మృతుడికి భార్య, పిల్లలున్నారు.



తేజా నాయక్ (ఫైల్)

అంగన్‌వాడీ వార్షికోత్సవం

కోనరావుపేట: మండలంలోని నిమ్మపల్లిలోని అంగన్‌వాడీ సెంటర్–3లో శనివారం వార్షికోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులతో ఆటపాటలతో ఆనందంగా గడిపారు. అనంతరం వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ గంగలక్ష్మి, టీచర్ గూడూరి శారద, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
సిరిసిల్ల జిల్లా : 9951602934, 9010610963
Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
సిరిసిల్ల : రఘు - 7331119957
వేములవాడ : నవీన్ - 7997958211
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899